www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 28 డిసెంబర్ 2023
5
కాకినాడ

పొంచివున్న ప్రమాదం ..!

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని జగపతినగరం గ్రామ పంచాయతీ పరిధిలోని ఒకటో వార్డులో రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. రోడ్డు మధ్యలో ఈ స్తంభం ఉండటం వల్ల పిల్లలు, ద్విచక్రవాహనదారులు పలు ప్రమాదాలకు గురౌతున్నారు. దీనికితోడు విద్యుత్ స్తంభం పెచ్చులుగా ఊడిపడుతున్నాయి. పైగా గాలి వీచే సమయంలో విద్యుత్ వైర్ల రాపిడితో మంటలు వస్తూ నిప్పు రవ్వలు కిందకు రాలుతున్నాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఇదే అంశాన్ని విద్యుత్ శాఖ అధికారులకు పలు దఫాలుగా ఫిర్యాదు చేసినా ఫలితం లేదని 1వ వార్డు మెంబర్ ఆళ్ళ శ్రీమన్నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ ప్రారంభం

- వివిధ జిల్లాల నుంచి కాకినాడకు తరలొచ్చిన ప్రతినిధులు
- అల్లూరి సీతారామరాజు నగర్, ధీరజ్ సభా ప్రాంగణంలో సభ నిర్వహణ
- అఖిల భారత నాయకులతో పాటూ పలువురు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుల హాజరు
- ప్రారంభ సభ, కార్యదర్శి నివేదిక, గ్రూపు చర్చలతో మొదటి రోజు ముగింపు

జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

పెన్షనర్స్ ప్యారడైజ్‌గా పేరొందిన కాకినాడ నగరం ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభకు వేదికైంది. అల్లూరిసీతారామరాజు నగర్, ధీరజ్ సభా ప్రాంగణంలో ఈ మహాసభ బుధవారం ఉత్తేజభరిత వాతావరణంలో ప్రారంభమైంది. సభా ప్రాంగణాన్ని నాయకులు ఫ్లెక్సీలు, సెల్ఫీ పాయింట్లతో అందంగా తీర్చిదిద్దారు. రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు హాజరయ్యారు. తొలిరోజు జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన సభ జిల్లాల వారీ చర్చల నివేదికతో ముగిసింది. మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం ప్రారంభోపన్యాసం చేయగా, ఎంఎల్‌సి ఐవి ఆహ్వాన సంఘం ఉపన్యాసం చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

విద్యారంగ పరిరక్షణకు మరిన్ని పోరాటాలు

పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

విద్యారంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్ అధ్యక్షతన జరిగిన 24వ రాష్ట్ర మహాసభలో ఆయన ప్రారంభ ఉపన్యాసమిచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలు బతికి ఉన్నాయంటే అది ఎస్ఎఫ్ఐ పోరాటాల ఫలితమేనన్నారు. నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీలంగా పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. చదువు అనేది వెనుకబాటు తనం, దోపిడీ, అజ్ఞానం, అన్యాయం నుంచి బయటకి తెచ్చేదిగా ఉండాలన్నారు. విద్యార్థుల ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. నూతన విద్యా విధానం వల్ల జరుగుతున్న నష్టాలను ఆయన వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల స్కూళ్లు మూతబడ్డాయన్నారు. ఖాళీ టీచర్ పోస్టులు భర్తీ కావడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను అమలు చేస్తుండడం బాధాకరమన్నారు. నానాటికీ విద్యా ప్రమాణాలు దిగజారుతున్నా ప్రభుత్వాలకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎపిలో నాణ్యమైన చదువులు కరువయ్యాయన్నారు. అనంతరం ఎంఎల్‌సి ఐవి ఆహ్వాన సంఘం ఉపన్యాసం చేశారు.

ఎస్ఎఫ్ఐ పతాకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 24వ రాష్ట్ర మహాసభ కాకినాడలోని అల్లూరి సీతారామరాజు నగర్, ధీరజ్ సభా ప్రాంగణంలో ఉత్సాహపూరితమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ ఎస్ఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షుడు విపి.సాను అమరవీరుల స్తూపానికి, అల్లూరి సీతారామరాజు, ధీరజ్ రాజేంద్రన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆలిండియా ఉపాధ్యక్షులు ఆదర్శ్ సాజి, పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు, పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం, తదితరులు నివాళులర్పించారు. మహాసభ ప్రాంగణం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఉద్యమ గీతాలు ఆలపించారు. 'వీరులారా వందనం.. విద్యార్థి అమరులారా వందనం మీ పాదాలకు'.. అంటూ ఎస్ఎఫ్ఐ నాయకులు గీతాలను ఆలపించారు.

అమరవీరులకు నివాళి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ అధ్యక్షతన బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి చిత్రపటానికి మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్వాతంత్ర్య పోరాట వీర కిశోరం భగత్ సింగ్ విగ్రహానికి పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షులు విపి.సాను, ఆలిండియా ఉపాధ్యక్షులు ఆదర్శ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాప తీర్మానాన్ని సిహెచ్.వినోద్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.

ఆకట్టుకున్న సభా ప్రాంగణం

అల్లూరి సీతారామరాజు నగర్‌లో ధీరజ్ సభ ప్రాంగణంలో మహాసభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నాయకులు తెలిపారు. మహాసభ ప్రాంగణం వద్ద 1970 సంవత్సరం నుంచి 2021 వరకు ఎన్నికైన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల ఫోటో ఫ్రేమ్స్ ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణం వద్ద సెల్ఫీ ఫ్రేమ్, ఐ లవ్ ఎస్ఎఫ్ఐ, ప్రధాన ద్వారం ఎదురుగా 'మా స్ఫూర్తి' అంటూ దేశ, అంతర్జాతీయ నాయకుల చిత్రపటాలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజానాట్యమండలి కళాకారులు విద్యార్థి ఉద్యమ గీతాలను ఆలపించారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ ప్రవేశపెట్టిన సంతాప తీర్మానం అనంతరం నాయకుల సంతాపం

మంత్రులు, ఎంపీలు, ఎంఎల్ఎ గృహాలు

ముట్టడి

సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు దిగిన అంగన్‌వాడీల ఉద్యమం తీవ్రతరం అవుతోంది. 15 రోజులుగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేసిన బుధవారం ఎంఎల్‌ఎలు, మంత్రులు, ఎంపీల ఇళ్లను ముట్టడించారు. ప్రభుత్వ న్యాయం చేయాలని వినతిపత్రాలను అందించారు. ముట్టడిని కట్టడి చేసేందుకు పోలీసులు ఎంఎల్‌ఎల ఇళ్ల వద్ద బందోబస్తును ఏర్పాటు చేశారు.

జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఎంఎల్ఎ చంటిబాబు ఇంటిని ముట్టడించిన అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ అంగన్‌వాడీలు ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి గృహాన్ని ముట్టడించారు. అనంతరం వినతిపత్రాన్ని ఎంఎల్ఎకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం ర్యాలీగా నిరసన శిబిరానికి చేరుకున్నారు. నిరసన శిబిరాన్ని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు(ఐవి), అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రావతి, టిడిపి నాయకుడు, మాజీ జడ్‌పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు పేరభత్తుల రాజశేఖర్, చప్పిడి వెంకటేశ్వరరావు, దాపు వెంకన్న, ఆర్.సీతయ్య, చలపతిరావు సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకుల జి.రమణమ్మ, సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ, యూనియన్ నాయకులు రమ, నీరజ, విజయ, మున్ని, సరోజ, పాల్గొన్నారు. **కోటనందూరు** అంగన్‌వాడీలు మంత్రి దాడిశెట్టి రాజా ఇంటి ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. కోటనందూరు, తుని, తుని రూరల్, తొండంగి మండలాలకు చెందిన అంగన్‌వాడీలు మంత్రి ఇంటిని ముట్టడించేందుకు బయలుదేరారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, అంగన్‌వాడీలకు మధ్య తీవ్ర వాగ్వావాదం చోటుచేసుకుంది. అంగన్‌వాడీలు రోడ్డుపైనే బైఠాయించారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గింది.

పెద్దాపురంలో దొరబాబు ఇంటి ముట్టడిలో అంగన్‌వాడీలు

పెద్దఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్‌వాడీలు నినదించారు. యూనియన్ నాయకులతో పోలీసులు చర్చలు నిర్వహించి ఆఖరికి 20 మందిని మంత్రికి వినతిపత్రం ఇచ్చేందుకు అనుమతి ఇచ్చారు. అనంతరం మంత్రి దాడిశెట్టి రాజాను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమస్యను పరిష్కరించేలా ముఖ్యమంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.శ్రీనివాస్, ఎస్‌కె.పద్మ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వై.ధనలక్ష్మి, మేరీ సమాధానం, లలిత,

తునిలో అంగన్‌వాడీలతో వాగ్వాదానికి దిగుతున్న పోలీసులు

లవరత్నం పాల్గొన్నారు. **తాళ్లరేవు** అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న అంగన్‌వాడీల నిరసన శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధూళిపూడి వెంకటరమణ, టేకుమూడి లక్ష్మణరావు, యూనియన్ నాయకులు కృష్ణవేణి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **పిఠాపురం** ఎంఎల్ఎ పెండెం దొరబాబు ఇంటిని అంగన్‌వాడీలు ముట్టడించారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ, ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి అధ్యక్షరాలు తుల్లతీ తేల్చి చెప్పారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.చిన్న, ఒ. నందీశ్వరరావు, కార్పెంటర్ యూనియన్ నాయకులు జి.వీరబాబు, యూనియన్ నాయకులు విజయ శాంత, ప్రజావాణి, బేబీరాణి, వి.వెంకటలక్ష్మి, బి.లక్ష్మి పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** మండలం ఇర్రిపాకలో ఉన్న ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు ఇంటిని అంగన్‌వాడీలు ముట్టడించారు. ఉదయం పది గంటల నుంచి ఒంటి గంట వరకూ ఎండను లెక్కచేయకుండా ముట్టడి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఎంఎల్ఎ లేకపోవడంతో ఆయన పిఎకు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం దీక్షాశిబిరానికి వచ్చి రిలే నిరహారదీక్షను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుజాత, రత్నం, అనంతలక్ష్మి, గంగాభవాని, రాజేశ్వరి, సావిత్రి, పాల్గొన్నారు. **పెద్దాపురంలో** రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు గృహాన్ని అంగన్‌వాడీలు ముట్టడించారు. తొలుత ప్రసన్నాంజనేయ విగ్రహం సెంటర్ నుంచి దొరబాబు గృహం వరకు ప్రదర్శన చేశారు. ముట్టడిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. వారిని లెక్కచేయకుండా ముందుకు వెళ్లి ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.క్రాంతికుమార్, యూనియన్ నాయకులు దాడి బేబీ, అమల, వరలక్ష్మి, టి.నాగమణి, ఎస్తేరు రాణి, కుమారి, స్నేహ, వరకుమారి, వసంత, లలిత, టిఎల్.పద్మావతి పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** అంగన్‌వాడీల ఎంఎల్ఎ కురసాల కన్నబాబు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఎంఎల్ఎ లేకపోవడంతో రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కమిటి ఛైర్మన్, ఎంఎల్ఎ తండ్రి కురసాల సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు మేడిశెట్టి వెంకటరమణ, అంగన్‌వాడీ నాయకులు పి.వీరవేణి, ఎస్.వరలక్ష్మి, ఎస్ఎస్.కుమారి, దైవకుమారి, అచ్చారత్నం పాల్గొన్నారు. **కరప** ఎంఎల్ఎల ఇంటి ముట్టడి కార్యక్రమానికి మండలం నుంచి పెద్దఎత్తున అంగన్‌వాడీలు తరలివెళ్లారు.

అంగన్‌వాడీలకు ఆశాల మద్దతు

కాకినాడలో అంగన్‌వాడీలకు మద్దతుగా ధర్నా చేస్తున్న ఆశాలు

ప్రజాశక్తి - కాకినాడ, తాళ్ళరేవు

అంగన్‌వాడీల సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్లు కాకినాడలో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం సెంటర్ దగ్గర నుంచి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందిం చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, నార్ల ఈశ్వరి మాట్లా డారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధి కారి మలకా వెంకటరమణ, ఆశ వర్కర్స్ నాయ కులు ఎం భారతి, కృప, రేవతి, మీనాక్షి, ఉమా, నాగలక్ష్మి, వేణి, రాణి, తదితరులు పాల్గొన్నారు. తాళ్లరేవు మండలంలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఆశ వర్కర్లు స్థానిక సంతపేట నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ప్రదర్శన చేశారు. అనంతరం తహశీల్దార ఎస్.పోతురాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయ కులు నాగలక్ష్మి, శ్రీదేవి, వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ నాయకులు ఆదిలక్ష్మి, కృష్ణవేణి, సత్య పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



బతికున్నోడెవ్వడూ ఓటేస్తాడని నమ్మకం లేదట.. అందుకని..!!

జిల్లాలో తగ్గిన నేరాల సంఖ్య

-జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్ వెల్లడి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి సతీష్‌కుమార్

ప్రజాశక్తి - కాకినాడ

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాల సంఖ్య సుమారు 18 శాతం తగ్గినట్లు జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ తెలిపారు. ఎస్‌పి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవగాహన కార్యక్రమాలు, నాటు సారాను ధ్వంసం చేయడం, వారిపై కేసులు పెట్టడం వల్ల నేరాల సంఖ్య తగ్గిందన్నారు. 2022లో 8549 కేసులు నమోదు కాగా 2023లో 7019 కేసులు నమోదైనట్లు తెలిపారు. 702 పేకాట, కోడిపందాలు కేసుల్లో 2655 మందిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.42 లక్షల 70 వేల 208ల సొత్తుతోపాటుగా, 45 కోడిపుంజులు, 134 వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి నేరాలపై 2022తో పోలిస్తే 2023లో 38 శాతం కూడా తగ్గాయన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారి సంఖ్య పెరిగిందని 2022లో 4,412 కేసులు నమోదు చేయగా 2023లో 10,505 కేసులు నమోదు నమోదు చేసినట్లు చెప్పారు. కోడిపందాలు, పేకాట గంజాయి వంటి అమ్మేవారిపైన, నిర్వహించే వారిపై చర్యలు చేపట్టి పీడీ యాక్ట్‌ను నమోదు చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి 35 వాహనాలను, 2069 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి తెలిపారు. 2024 సంవత్సరంలో తప్పు చేస్తే శిక్ష తప్పదు అనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించడం, పిడి చట్టం, బహిష్కరణ ద్వారా రౌడీ మూకలపై కఠిన చర్యలు, 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు కార్యాచరణ, ఇంటి దొంగతనాల నివారణ, దొంగలించబడిన సొత్తును రికవరీ చేయడం వంటి అంశాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. డిసెంబర్ 31, 2024 జనవరి 1న నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్‌పి పి.శ్రీనివాస్, కాకినాడ డిఎస్‌పి పి.మురళీకృష్ణా రెడ్డి, పెద్దాపురం డిఎస్‌పి కె.లలితా కుమారి పాల్గొన్నారు.

ఉన్నత విద్యా ప్రమాణాలు సాధించాలి



విద్యార్థులకు టాబ్స్ ఇస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

విద్యార్థులు సాంకేతికతను వినియోగించుకుని ఉన్నత విద్యా ప్రమాణాలను సాధించాలని మునిసిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అన్నారు. స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు టాబ్స్‌ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న టాబ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యులు దవులూరి సుబ్బారావు, హెచ్‌ఎం.సాయి రామకృష్ణ పేరెంట్స్ కమిటీ సభ్యులు డి.రామాంజనేయులు, టీచర్లు ఎల్‌వి.కుమారి, కె.శ్రీనివాస్, సిహెచ్.భద్ర, జి.బేబీరాణి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సహనాన్ని పరీక్షించొద్దు

డిఇఒ కార్యాలయం వద్ద ధర్నాచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ప్రజాశక్తి - కాకినాడ

సమగ్ర శిక్ష ఉద్యోగుల సహనాన్ని పరీక్షిం చవద్దని యూనియన్ జెఎసి అధ్యక్ష, కార్యదర్శులు ఎం.చంటిబాబు, సత్య నాగమణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డిఇఒ కార్యాలయం వద్ద జరుగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన దీక్ష బుధవారం నాటికి 8వరోజుకు చేరింది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఇన్‌ఛార్జ్ డిఇఒ జి.నాగమణి, కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంజాబ్, చత్తీస్ ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో విద్యాశాఖలో పనిచేసే సమగ్రశిక్షా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పార్ట్ టైం విధా నాన్ని రద్దుచేసి మినిమం టైంస్కేల్ ప్రకారం వేతనాలను చెల్లించాలని కోరారు. సర్వశిక్ష అభియాన్ నిర్వహణ కోసం కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కేటాయించలేదని విమర్శించారు. కేంద్రం ఇచ్చే నిధులను సైతం జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టించడం వల్లే తమకు నాలుగు నెలలుగా వేతనాలు లేకుండా పోయాయని అన్నారు. 2014 ముందు పని చేసే కాంట్రాక్టు ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేసేందుకు జగన్ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలలో 2005 నుంచి పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎందుకు లేరని ప్రశ్నించారు. తక్షణం రాష్ట్రవ్యాప్తంగా సమగ్రశిక్షలో పనిచేసే 25 వేల మంది ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు పివివి మహాలక్ష్మి, ఎ.లోవరాజు, సహాయ కార్యదర్శులు జి.నారాయణ, శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పి.రాజు, ఎం.గంగాధర్, రాధాకృష్ణ నాయకత్వం వహించారు.

నేరాలు ఘోరాలు

72 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

యానాం నుంచి అక్రమంగా మద్యం తీసుకెళ్తున్న అయినవిల్లి లంకకు చెందిన దాకారపు రవిరాజు అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 60 మద్యం బాటిళ్లు స్వాధీన పరుచుకున్నారు. మొబైల్ ఫోను, సరుకు రవాణాకు వినియోగించిన స్కూటీ స్వాధీనం చేసుకుని అతనిని రిమాండ్‌కు తరలించారు. మరో కేసుకు సంబంధించి పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెంకు చెందిన గూడె వెంకటేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 12 మద్యం సీసాలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు. తాళ్లరేవు సెబ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జెవి.భవాని, ఎంవివివి.కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పేకాడుతున్న ఆరుగురు అరెస్ట్

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని కాపవరంలో పేకాడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2,430 నగుదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎం.సూర్యభగవాన్ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

యువకుని ఆత్మ హత్య

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం జెడి వరల్డ్ షాప్‌లో పనిచేస్తున్న కుడుపూడి హరీష్ (25) మానసిక వత్తిడితో బుధవారం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయాడు. అతడు పని చేస్తున్న షాప్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబాన్ని సరిగ్గా చూసుకోలేక పోతున్నానని, మానసిక వత్తిడి తట్టుకోలేక పోతున్నానని రాసిన సూసైడ్ నోట్‌ను పోలీస్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ క్రాంతి కుమార్ తెలిపారు.

సారాతో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి -దేవరపల్లి

ఎస్ఇబి స్టేషన్ దేవరపల్లి పరిధిలో తమ సిబ్బందితో బుధవారం నిర్వహించిన దాడుల్లో ఇద్దరిని అదుపులోనికి తీసుకుని రిమాండ్‌కు పంపినట్టు సిఐ డి.సుధ తెలిపారు ఈ దాడులల్లో నాటు సారా స్వాధీనం చేసుకుని దేవరపల్లి మండలం యర్నగూడెంకు చెందిన బొల్లం పవన్ పోసి, గోపాలపురం మండలం జగన్నాధపురానికి చెందిన ఒక మహిళను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్టు ఆమె తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు.

దరియాలతిప్పలో సంకల్పయాత్ర

ప్రజాశక్తి - యానాం

స్థానిక దరియాలతిప్ప గ్రామంలో వికసిత్ భారత సంకల్ప యాత్రలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచార వాహనంలో ప్రజలకు అర్థమయ్యే విధంగా పథకాలను ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వ 2024 సంవత్సరపు క్యాలెండర్‌ను ఆర్ఎఒ మునిస్వామి ఆవిష్కరించారు. అనంతరం అధికారులు మోడీ ప్రభుత్వ హామీ సెల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం, ప్రభుత్వ ఆసుపత్రి డిడి టి రవిశంకర్, రేకాడి కృష్ణమూర్తి, ఖండవల్లి రామకృష్ణ, ఖాన్, రమణ, పోలిశెట్టి ఆదినారాయణ, తిరుకోటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

ప్రధానమంత్రి ఐదు లక్షల ఉచిత ఆరోగ్య బీమా పథకానికి సంబంధించి నియోజకవర్గ ప్రజలు పేర్లు నమోదు చేసుకోవాలని వైద్యశాఖ అధికారి టి.రవిశంకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చాలామంది పేర్లు నమోదు చేసుకోలేదని, అలాంటివారి జాబితా ఆయా గ్రామాల ఆశా వర్కర్ల దగ్గర ఉందని తెలిపారు. జాబితాలో పేర్లు లేనివారు తక్షణమే తమ పేర్లను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మూడవ అంతస్తులో ఉన్న ఎన్ఆర్‌హెచ్ఎమ్ ఆఫీస్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వచ్చేటప్పుడు తమ వెంట రెడ్ రేషన్ కార్డు, ఆధార్ కార్డ్ తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుకి సంబంధించి మొబైల్ ఫోన్‌లో health-id.ndhm. gov.in,,,abha.abdm.gov.in లింక్‌ల ద్వారా కార్డు పొందవచ్చని తెలిపారు. లేదా ఆశా వర్కర్లను సంప్రదించాలన్నారు.

ఓటర్ల నమోదు ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి - యానాం

పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పుదుచ్చేరి ఎన్నికల శాఖ డిప్యూటీ సిఇఒ ఎం.ఆదర్శ్ బుధవారం యానాంలో ఓటరుల నమోదు ప్రక్రియను ఆర్ఎఒ మునిస్వామితో కలిసి పరిశీలించారు. జనవరి 5న ఓటరు తుది జాబితా రానున్నందున దరఖాస్తుల వివరాలు ఏ మేరకు సక్రమంగా ఉన్నాయన్న అంశాన్ని సెక్టార్ అధికారులు, బిఎల్ఒలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

29న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలో 33/11 కెవి. తాళ్ళరేవు సబ్ స్టేషన్ పరిధిలో మెయింటనెన్స్ వర్క్ చేయు నిమిత్తం ఈ నెల 29వ తేదీ శుక్రవారం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ శాఖ కాకినాడ ఇఇ జి.ప్రసాద్ తెలిపారు. తాళ్లరేవు, మల్లవరం, జార్జిపేట, గాడిమొగ, భైరవపాలెం, పోలేకుర్రు పంచాయతీల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు, కోరంగి, సీతారాంపురం, పెద్ద బొడ్డు వెంకటయపాలెం, చిన్న బొడ్డు వెంకటయపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. ఈ అసౌకర్యాన్ని గమనించి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

సర్పంచ్ కుటుంబానికి పంతం పరామర్శ

ప్రజాశక్తి - కరప

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కురాడ గ్రామ సర్పంచ్ వాసంశెట్టి వెంకటరమణ మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న జనసేన పార్టీ నాయకుడు పంతం నానాజీ ఆయన కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎలుగుబంట్ల సూరిబాబు, మట్ట కృష్ణ, తారకం, టేకుముడి సాయిరాం, భోగిరెడ్డి కొండబాబు పాల్గొన్నారు.

ఇట్స్... ఫొటో టైమ్.. ప్రాంగణం వద్ద ఫొటో ఫ్రేమ్‌లో బాలికలు

కదిలొచ్చిన విద్యార్థి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 24వ మహాసభ బుధవారం కాకినాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర నలుమూలల నుంచి నాయకులు కదిలొచ్చారు. మొదటి రోజు ఆద్యంతం ఉత్తేజ భరితంగా సాగింది. నాయకుల ప్రసంగాలు ఉద్యమ స్ఫూర్తిని నింపాయి. ప్రజానాట్యమండలి కళాకారులు ఉద్యమ గీతాలు ఆలోచింపజేశాయి. ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పనిచేసి మాజీ నాయకులు, ప్రస్తుత నాయకులతో ప్రాంగణం కళకళలాడింది.

మహాసభ వేదిక

విప్లవ స్తూపం వద్ద ఆలిండియా అధ్యక్షులు సాహూ విప్లవ జోహార్లు

సీనియర్ల మాటామంతీ...

గ్రూపు చర్చల్లో కాకినాడ జిల్లా ప్రతినిధులు

సాహు సమాలోచన...

ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

యుటిఎఫ్ పిలుపు మేరకు కాకినాడలో స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు గోవిందరాజులు ఆధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాని ఎంఎల్‌సి ఇళ్ళ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. జిల్లా యూటిఎఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వారి అవసరాల కోసం మూడేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్న పిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు, డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పెద్ది రాజు, వి.మహేష్, సి.హెచ్.వి రమణ, నాగమణి, తానిషా, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కరప, కాజులూరు, కాకినాడ సిటీ, అర్బన్, తాళ్ళరేవు, పెదపూడి మండలాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక మున్సిపల్ సెంటర్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి జి.ప్రభాకర్ వర్మ, రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము, జిల్లా కార్యదర్శి ఎంఎస్‌సి.మూర్తి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిహెచ్ కరుణాకర్, పట్టణ అధ్యక్షులు వి.జైరాజు, సామర్లకోట మండల అధ్యక్షులు ఎంబిఎన్.దేవి, పట్టణ అధ్యక్షులు ఎం.వీరమణి నాయకత్వం వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ పెద్దాపురం అధ్యక్షులు డి సుబ్రహ్మణ్యం, పెద్దాపురం ఎంఇఒ-1 ఇ.ప్రభాకర్ శర్మ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పెద్దాపురం మండల కార్యదర్శి బి కెనడి, పట్టణ కార్యదర్శి వివిఎన్.మధుకుమార్, సామర్లకోట మండల ప్రధాన కార్యదర్శి ఎన్.నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్ రాజా తదితరులు పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** ఉద్యోగ, ఉపాధ్యాయులకు నాలుగేళ్లుగా చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు రూ.18 వేల కోట్లను ప్రభుత్వం విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కెవివి.నగేష్, గౌరవ అధ్యక్షులు ఎంవి.సాయిరాం, జిల్లా కార్యదర్శులు ఎస్.వీరబాబు, బి.నూకరాజు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపిపి కార్యాలయం వద్ద 6 గంటల నిరసన దీక్ష యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పివి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట, గండేపల్లి, ఏలేశ్వరం, కిర్లంపూడి, ప్రత్తిపాడు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పిఠాపురం** యుటిఎఫ్ పిలుపు మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూటిఎఫ్ జిల్లా కోశాధికారి పివిఎన్.గణేశ్వరరావు, కాకినాడ జిల్లా ప్రధానకార్యదర్శి టి.రవిచక్రవర్తి మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగి వచ్చి బకాయిలు చెల్లించాలని లేకపోతే దశలవారీగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో జనవరి నెలలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్.సూరిబాబు, షేక్ రహిమాన్ బీ, టి.సీతారామయ్య, కుటుంబ సంక్షేమ పథకం బాధ్యులు ఎ.సీతారామరాజు, వి పాములయ్య, పిఠాపురం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

జగ్గంపేటలో ధర్నా చేస్తున్న యుటిఎఫ్ ఉపాధ్యాయులు

మోకాళ్లపై నిలబడి నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం రెండవ రోజుకు చేరుకుంది. **పెద్దాపురం** స్థానిక మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సిఐటియు)ఆధ్వర్యంలో మున్సిపల్ సెంటర్లో మున్సిపల్ కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు సిరపరపు శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వర్రె గిరి బాబు, శ్రీను, దొండపాటి శేఖర్, చేపల శ్రీను, బొప్పా శ్రీను, పాల్గొన్నారు. **గొల్లప్రోలు(పిఠాపురం)** నగర పంచాయతీ గొల్లప్రోలు పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.చిన్న, నందీశ్వరరావు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సిహెచ్‌వి. రమణ మాట్లాడారు. ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీల అమలు చేయాలన్నారు. కార్మికుల సమ్మెకు సిపిఎం నాయకులు కోనేటి రాజు, రజక వత్తి దారుల సంఘం నాయకులు కె.నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ నాయకులు నీలా యేసమ్మ, బి.సత్య వతి, సిహెచ్ రామారావు, సింహాచలం, మరిడయ్య పాల్గొన్నారు. **కోటనందూరు** తుని మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు నిరసన శిబిరం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి నక్కల శ్రీనివాస్‌లతోపాటు, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు వై.ధనలక్ష్మి, యుటిఎఫ్ నాయకులు పాల్గొని మద్దతు పలికారు.

పెద్దాపురంలో ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఘనంగా మైక్రోఫియస్టా-2023 సైన్స్ ఫెస్టివల్

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో మైక్రోఫియస్టా-2023 సైన్స్ ఫెస్టివల్ ఘనంగా జరిగింది. ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయ నిర్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ నిర్మల మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనా రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను, పోస్టర్ ప్రజెంటేషన్ తిలకించి అభినందించారు. మైక్రోఫియస్టా న్యూస్ లెటర్‌ను ఆవిష్కరించారు. డాక్టర్ సుగుణా రెడ్డి మైక్రోఫియస్టా ప్రాముఖ్యతను వివరించారు. ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నూతన కోర్సులను ప్రవేశ పెడుతూ, విద్యార్థులు సాంకేతికంగా, పరిశోధన రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మైక్రోఫియస్టా కార్యక్రమంలో పాల్గొన్న వివిధ కళాశాలల విద్యార్థులను అభినందించారు. డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక జ్ఞానంతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా అభ్యసించినప్పుడే పరిపూర్ణం అవుతారని అన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, మైండ్ గేమ్స్ వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. మైక్రో బయాలజీ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జ్ మూర్తి, జీవశాస్త్ర, సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధిపతులు డాక్టర్ బి.శ్రీను, వి.అనిల్ మరియు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

తొగరు శ్రీనివాస్‌కు ప్రథమ బహుమతి

ప్రజాశక్తి - గండేపల్లి

ఆధ్యాత్మిక ప్రశ్నల పోటీలో సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ తొగరు శ్రీనివాస్ ప్రథమ బహుమతి వచ్చిందని ఆదిత్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. సమరసత సేవా ఫౌండేషన్, అయోధ్య రామ మందిర నిర్మాణ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో కార్తికమాసం నెలరోజులపాటు ఆన్‌లైన్‌లో పోటీలు నిర్వహించిందన్నారు. ఆధ్యాత్మిక చింతన, ఆధ్యాత్మిక జ్ఞానం కొరవడుతున్న నేటి సమాజంలో ఆధ్యాత్మిక అంశాలపై చక్కటి అవగాహన కలిగిన తమ సంస్థ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌కు ప్రథమ బహుమతి సాధించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య డీన్ వి.సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎవిబిఎస్.శర్మ, క్యాషియర్ పెనుమల్లు సత్యనారాయణ, శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్, గిడుతూరి వెంకటేష్ ఆయనను అభినందించారు.

బాధ్యతగా వ్యవహరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

ప్రజాశక్తి - తాళ్లరేవు

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మేట్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఉపాధి కూలీలందరితో పనులను చేయించాలని ఎంపిపి రాయుడు సునీత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి మేట్స్‌కు శిక్షణా కార్యక్రమంను బుధవారం ఆమె ప్రారంభించారు. ఉపాధి హామీ పనుల్లో నాణ్యత పెంచాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని విడనాడాలని హితవు పలికారు. బాధ్యతగా లేని మేట్లపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ పెండ్యాల అన్నపూర్ణ, శిక్షణాధికారి సురేష్, రాయుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భీమేశ్వరుని జన్మ నక్షత్ర పూజలు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

కుమార రామ భీమేశ్వరాలయంలో భీమేశ్వర స్వామి జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్ర తిథిని పురస్కరించుకుని ఆలయంలో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణాదికారి డి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచి పిఠాపురం రాజావారి గోత్రనామాలతో శివునికి పంచామత అభిషేకాలు చేపట్టారు. అలాగే బాలా త్రిపుర సుందరి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజల అనంతరం శివలింగానికి చిన్న వెండి జటాఝుట అలంకరణ చేసి భక్తుల దర్శనార్థం అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రత్యేక ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజలో ఆలయ పండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా కార్యదర్శిగా మధుబాబు

ప్రజాశక్తి - తాళ్ళరేవు

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి కార్యదర్శిగా మోకా మధుబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మధుబాబు మాట్లాడారు. తనకు క్రియాశీలక బాధ్యతలు అప్పగించిన ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లా స్థాయిలో యువతను సమీకరించి పార్టీ విజయానికి మరింత కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ పదవి రావడం పట్ల సహకరించిన మండల పార్టీ నాయకులకు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

టిడిపిని గెలిపించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని నిమ్మకాయల రంగనాగ్ అన్నారు. మండలంలోని కట్టమూరు గ్రామంలో బుధవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి టిడిపి మినీ మ్యేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసుకోవడం ద్వారానే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనవరి 3న సిఎం జగన్ రాక

ప్రజాశక్తి - కాకినాడ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనవరి మూడో తేదీన జిల్లా కేంద్రం కాకినాడ రానున్నారని సిటి ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ పెన్షన్‌ను రూ.3 వేలకు పెంపుదల చేసే కార్యక్రమంతోపాటు, వివిధ అభివృద్ధి పనులను సిఎం ప్రారంభిస్తారన్నారు. బుధవారం ఆయన కమిషనర్ నాగ నరసింహారావుతో కలిసి రాగిరెడ్డి వెంకట జయరాం కుమార్ కళాక్షేత్రాన్ని, స్కేటింగ్ రింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా పింఛన్ సొమ్మును పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం ఉన్న రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంపుదల చేసే కార్యక్రమాన్ని కాకినాడలో ప్రారంభిస్తారన్నారు. అలాగే ముత్తా గోపాలకష్ణ వారధి (కొండయ్య పాలెం ఫ్లైఓవర్), రూ.20 కోట్లతో నిర్మించిన రాగిరెడ్డి కళాక్షేత్రం, రూ.ఏడు కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన స్కేటింగ్ రింగ్‌ను సిఎం ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ ఎస్ఇ ఎం.వెంకటరావు, కన్స్ట్రక్షన్ మేనేజర్ కామేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మరోసారి వైసిపిని గెలిపిస్తాం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మరోసారి జగ్గంపేట నియోజకవర్గంలో వైసిపిని గెలిపిస్తామని సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురామ్ ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు పార్టీ శ్రేణులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ముందు వైసిపిలోకి రావడం, వారి అవసరాలు తీరిన తరువాత పార్టీపై నిందలు వేసి వెళ్లిపోవడం సర్వసాధారణమని అన్నారు. తమ పార్టీలో నాయకులకన్నా..కార్యకర్తలే బలమన్నారు. త్వరలోనే పార్టీ కార్యకర్తల, అభిమానుల సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

రాష్ట్ర స్థాయికి స్మార్ట్ హెల్మెట్ ప్రాజెక్ట్

ప్రజాశక్తి - కాజులూరు

రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌కు స్మార్ట్ హెల్మెట్ ప్రాజెక్టు ఎంపికైందని స్థానిక జడ్‌పి పాఠశాల హెచ్ఎం పంపన కృష్ణమూర్తి తెలిపారు. స్థానికంగా బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. కాకినాడలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో తమ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి తోట భద్రాచలం రూపొందించిన స్మార్ట్ హెల్మెట్ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక అయిందన్నారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఈ ప్రాజెక్ట్‌కు మొదటి బహుమతి లభించిందని తెలిపారు. అటల్ టింకరింగ్ లాబ్ ద్వారా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చింతా నారాయణమూర్తి గైడెన్స్‌లో స్మార్ట్ హెల్మెట్ అనే ప్రాజెక్టు రూపొందించారని తెలిపారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తేనే బైక్ స్టార్ట్ అయ్యే అవకాశం ఉండడంతో ప్రతి ఒక్కరికీ హెల్మెట్ ధరించడం అలవాటు అవుతుందని తెలిపారు. గురువారం కడపలో జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఉత్తమ ప్రతిభను చూపిన విద్యార్థి తోట భద్రాచలంను జడ్‌పిటిసి వనుం సుబ్బారావు, ఎంపిపి మాతా భారతీ మురళీ, గ్రామ ఉప సర్పంచ్ దండంగి చిన్నారావు, పిఎంసి ఛైర్మన్ రాధాకృష్ణ, పాఠశాల అభివృద్ధి దాత అన్యం రామం, ఎంఇఒలు వివేకానంద, జాన్, ఉపాధ్యాయులు అభినందించారు.

CHANGE OF NAME

My old name is **KOTTAPALLI RAMAKRISHNA SRINIVAS**, **S/o.Surya Bhaskararao** my changed new name is **KOTTAPALLI RAMA KRISHNA SRINIVASU**

KOTTAPALLI RAMAKRISHNA SRINIVASU
D.No.4-122, Peravali Village & Mandal, E.G.Dist., A.P.

పేరు మార్పు ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి, కానూరు గ్రామానికి చెందిన మిద్దే శ్రీనివాసు, s/o. మిద్దే సత్యనారాయణ (లేటు) అను నా పేరు, నా భార్య పేరు, నా తండ్రి పేరు, నా పుట్టిన తేది, నా డోరు నెంబరు గతంలో పాస్‌పోర్టు నందు మిద్దాడే శ్రీను, మిద్దాడే ఆదిలక్ష్మి, మిద్దాడే సత్యనారాయణ, డోరు నెంబరు 4-119, పుట్టిన తేది 05-02-1979 గా నమోదైంది. నా అసలు పేరు మిద్దే శ్రీనివాసు, నా భార్య పేరు మిద్దే లక్ష్మి, నా తండ్రి పేరు మిద్దే సత్యనారాయణ (లేటు), నా పుట్టిన తేది 03-02-1980, డోరు నెంబరు 4-73 అని పత్రికాముఖంగా తెలియజేస్తున్నాను.

అడ్రస్:మిద్దే శ్రీనివాసు, s/o. మిద్దే సత్యనారాయణ, డోరు నెం. 4-73, కానూరు గ్రామం, పెరవలి మండలం, తూ.గో. జిల్లా

CHANGE OF NAME

I, **MANIVELTHI TATAJEE**, S/o. M.Atchiyya, R/o. D.No.1-85, Balaramapuram, Kakinada District, A.P., have changing my name from **MANELTHI TATAJEE** (Old Name) to **MANIVELTHI TATAJEE** (New Name). Henceforth I am being called as **MANIVELTHI TATAJEE**. This is for all purposes.

CHANGE OF NAME & D.o.B

I MEERZA RAZA HUSSAIN, S/o. ABBAS HUSSAIN Resident of D.No: 2-80, Muslim Veedhi ,Mamidikuduru(V), Mamidikuduru Mandal, Dr.B.R. Ambedkar Konaseema District, Andhra Pradesh, Pin-533247 have change my name and Date of Birth from existing name MIRZA JAFAR HUSSAIN, D.O.B: 10-12-1987 (old) to **MEERZA RAZA HUSSAIN**, D.O.B: **28-06-1992** (New) as per Affidavit 21/12/2023 executed in presence of Advocate-Notary Public, East Godavari District.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT ELURU
M.V.O.P.No. 152/2023

Between :
Areti Suresh - Petitiner
And
Pasupuleti Dharmendra & others - Respondents

R1 - Pasupuleti Dharmendra, S/o. Nanaji, Aged 35 years, Driver of Tanker Lorry bearing No. AP31TB1949, R/o. H.No.1-11, Ambethkar Centre, Chitrada village, Pithapuram (M), Kakinada District-533450.

మీరు పై తెలిపిన MVOP 152/23 లో పై తెలిపిన 1వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, ఏలూరు వారి కోర్టు వారి యొక్క ఉత్తరువు ప్రకారం మీకు జనవరి, 4వ తేదీ 2024వ సం.రం. ఉదయం 10-30 ని॥లకు హాజరు కావలెను. లేని యెడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేది : 04-01-2024

Sri. Yeleti Manoharam,
Advocate, ELURU, Cell No. 9849234161